## ప్రాణాలు బలిపెట్టి లాభాలు సాధిస్తే

# కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తారా..?

- సింగరేణి కార్మికుల కష్టార్జితంతో ఏర్పాటు చేసిన జైపూర్, సోలార్ కంపెనీలో కార్మికులు శూన్యం
- ఇదే నా సింగరేణి సాధించిన ఘనత
- విలేకరుల సమావేశంలో ఎస్వి, టిఎస్‌లు ధ్వజం




**కొత్తగూడెం, డిసెంబర్18(కెరటం ప్రతినిధి)**

కొత్త గనులు కొత్త ఉద్యోగాలు ఇచ్చేందుకు అడ్డమేటి కోట్ల రూపాయలు కేటాయించి పెట్టుబడితో కలిగిన నైని కోల్ బ్లాకులో ఇద్దరే కార్మికులు సిగ్గుచేటు విప్లవ కార్మిక సంఘాల చక్రంలో సుత్తి గుర్తును గెలిపించండి డిసెంబర్ 27 తారీఖున సింగరేణిలో కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు జరగబోతున్నాయని సింగరేణి పరిశ్రమ మనుగడ ప్రశ్నార్ధకమైన పరిస్థితుల్లో జరుగుతున్న ఈ ఎన్నికలలో కార్మికులు పరిశ్రమ మనుగడ కోసం ఆలోచన చేయాలని ఐఎఫ్టియు జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. సింగరేణి గుర్తింపు ఎన్నికలలో మూడు విప్లవ కార్మిక యూనియన్లు చక్రంలో గుర్తులు సుత్తి గుర్తును గెలిపించాలని ఐక్య కూటమిగా ఏర్పడినందున సింగరేణి కార్మికులు జివిఎల్‌బికెఎస్ ఆదరించాలని వారి విజ్ఞప్తి చేశారు. రైటర్స్ బస్తీలో ఐఎఫ్టియు కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో సాదినేని వెంకటేశ్వర రావు, శ్రీనివాసులు ప్రసంగించారు. ఈ ప్రెస్ మీట్‌లో జిఎల్‌బికెఎస్ జనరల్ సెక్రెటరీ జె సీతారామయ్య, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఎల్ విశ్వనాథం తెలంగాణ జిఎల్బి కేస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరరావు, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం సంజీవ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి మోత్కూరి మల్లికార్జున్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్వి, టిఎస్‌లు ప్రసంగిస్తూ సింగరేణి సంస్థలు ప్రాణాలకు తెగించి కార్మికులు లాభాలు సాధిస్తున్నారని ప్రభుత్వం కొత్త భూగర్భంలో అనుమతించకుండా ఉన్న బొగ్గు బావులను మూసివేస్తున్నదని సింగరేణి వైద్యశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన యాజమాన్యం సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ కమిషన్ల కోసం సింగరేణి సొమ్మును దుబార చేస్తుందన్నారు. కార్మికులకు కనీస సౌకర్యాలు వసతి సౌకర్యాలు కల్పించడం లేదని విద్యాలయాలను మూసివేస్తున్నదని హాస్పిటల్స్, స్కూల్స్, భూగర్భ గనులతో సహా అన్ని కార్యాలయాల్లో కాంట్రాక్టు కార్మికులను వినియోగించటం మైన్స్ యాక్ట్‌కు వ్యతిరేకమైనదని విమర్శించారు. కార్మికులకు కనీస రక్షణ చర్యలను అమలు చేయడంలో యాజమాన్యం శ్రద్ధ చూపటం లేదని అందువలన యాక్సిడెంట్లు పెరిగిపోయాయి అని పేర్కొన్నారు. కార్మికుల పని భారం పెంచి నిర్బంధంగా పనిచేస్తున్నారని ప్రశ్నించే అవకాశాలు లేకుండా జైలుగా మార్చేశారని వారు ఆరోపించారు. కార్మిక సంఘాలను నిర్మూలించే లక్ష్యంతో తమ జేబు సంస్థలను గెలిపించుకొని సింగరేణి సజీవ సమాధి చేయాలన్న ఉద్దేశంతో యాజమాన్యం ఎన్నికల ను ఉపయోగించుకుంటున్నదని అందులో భాగంగానే చట్ట వ్యతిరేక నిర్బంధ పూరిత అప్రజాస్వామిక కోడ్ ఆఫ్ డిసిప్లేన్ రూపొందించారని దీని మార్పు కోసం 13 సంఘాలు డిమాండ్ చేసినప్పటికీ ఏఐటి యుసి, బి ఎం ఎస్ అండతోటి ఎన్నికల షెడ్యూల్ ని విడుదల చేశారని విమర్శించారు. గుడ్డు, రొట్టె, బెల్లం, ఇళ్ల స్థలాలు కాలనీల నిర్మాణం, వైద్యం, విద్యాలయాలు మంచినీటి వసతి లాంటి వాటిని సాధించిన ఘనత విప్లవ కార్మిక సంఘాలకే ఉందని సింగరేణి సంస్థలో ఎడ్లబండ్ల కార్మికులు డిఎల్ఆర్ కార్మికులు జయించిన చరిత్ర కోయగూడెంతో పాటు సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నూతన ఉద్యోగాలు భూగర్భ జనుల కోసం పోరాడిన చరిత్ర విప్లవ కార్మిక సంఘాలకే ఉందని వారు వివరించారు.సింగరేణి ఎన్నికలలో మూడు విప్లవ సంస్థలు బలపరుస్తున్న గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం(జిఎల్‌బికెఎస్) చక్రంలో సుత్తి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు.




# ఢిల్లీలో ఎస్సీ వర్గీకరణ కోసం మౌనదీక్ష



### పాల్గొన్న టీఎంజేఏసీ యూత్ జిల్లా అధ్యక్షులు గద్దల రమేష్

**పాల్వంచ, డిసెంబర్18(కెరటం ప్రతినిధి)**

శీతాకాలం పార్లమెంటు సమావేశంలో ఏబిసిడి ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశం పెట్టాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ తెలంగాణ భవనంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో మౌనం దీక్ష సోమవారం చేయడం జరిగింది ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును బిజెపి మెడల వంచి ఎస్సీ వర్గీకరణ బిల్లును పెట్టేవరకు వదిలే ప్రసక్తే లేదని డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు, మాదిగ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల శ్రీనివాస్, జిల్లా నాయకులు దేపంగి వెంకటరమణ, రాళ్లపల్లి నరసింహారావు, మాచర్ల విజయ్. తదితరులు పాల్గొన్నారు.

# పేట అభివృద్ధికై వేముల భారతి వినతి

**అశ్వారావుపేట, డిసెంబర్18(కెరటం ప్రతినిధి)**



అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణను పేట అభివృద్ధి పలు సమస్యలపై అశ్వారావుపేట ఎంపీటీసీ వేముల భారతి వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి పేరుతో అరకొర పనులతో ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ప్రజలను సైతం నొప్పించేలా పాలనను నడిపినటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అందులో భాగంగానే అశ్వారావుపేట సెంటర్ లైటింగ్ అని రోడ్డుకి ఇరువైపులా గుంతలు తవ్వి వ్యాపారస్తులకు ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించారు. ఈ సెంట్రల్ లైటింగ్ ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా తక్షణమే పూర్తి చేసి ప్రజలకు మేలు చేయాలని వినతి పత్రంలో సూచించారు. అదేవిధంగా మన ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో భాగంగా మహాలక్ష్మి పథకం ఎందరో నిరుపేదలకు చిరు ఉద్యోగులకు సైతం ఎంతో ఆసరాగా నిలబడి మహిళల ముఖంలో ఆనందాన్ని నింపుతుందని ఆమె అన్నారు. అదేవిధంగా ఈ పథకం ద్వారా కొంతవరకు ఆటో వాళ్లకు నష్టం చేకూరుతుందని, ఆటోని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న కుటుంబాలకు భరోసా కల్పించేలా అసెంబ్లీలో వారి గోడు వినిపించాలని స్థానిక ఎంపీటీసీ వేముల భారతి తెలియజేశారు.



# మంత్రి పొంగులేటిని సన్మానించిన కొత్వాల

**ఖమ్మం, డిసెంబర్18(కెరటం ప్రతినిధి)**

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి, సన్మానించారు. సోమవారం ఖమ్మంలోని పొంగులేటి కార్యాలయంలో పాల్వంచకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కలిశారు. పాల్వంచ నుండి ఖమ్మం వరకు కొత్తగూడెం నియోజకవర్గంలోని సుమారు 100 వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పొంగులేటిని శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్వాలతో పాటు పాల్వంచ మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, నందా నాయక్, కొత్తగూడెం కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, తోట దేవీప్రసన్న, బాదార్ల జోషి, కందుకూరి రాము, పిట్టల రాము, పులి సత్యనారాయణ, వజ్జల రాము, ధారా చిరంజీవి, కోండం పుల్లయ్య, సర్పంచ్ అనిత, నాగిరెడ్డి, గంధం నర్సింహారావు, వెంకట రెడ్డి, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకోసం సమిష్టిగా పనిచేద్దాం

### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, డిసెంబర్18(కెరటం ప్రతినిధి)**



శాంతి భద్రద్రతలు కాపాడడంకోసం, ప్రజా సమస్యల పరిస్కారంకోసం సమిష్టిగా పనిచేద్దమని, అధికార యంత్రంగం, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరా అన్నారు. తన నివాసంలో సోమవారం కొత్తగూడెం షబ్ డివిజనల్ పొలిసు అధికారి అబ్దుల్ రహమాన్, పలువురు సిఐలు, ఎస్సైలు కూనంనేనిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ ఛైర్పర్సర్ కాపు సీతా లక్ష్మి, పలువురు కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిదులు కూనంనేని పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా పనిచేస్తేనే సమస్యలకు పరిస్కారం లభిస్తుందని అన్నారు. సమస్యలపై స్పందింస్తూ త్వరితగతిన పరిష్కరించేందులు అధికారులు, ప్రజా ప్రతినిధులు భాద్యతగా తీసుకోవాలని కోరారు, తనకు అభినందనలు తెలిపిన అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య, కంచర్ల జమలయ్య, కె రత్నకుమారి తదితరులు వున్నారు.